

# జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 341 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 07, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# ఎన్నికల ప్రచారాల్లో.. ఎన్నో అబద్ధాలు !





జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నాయకుల అబద్ధపు హామీలు

రాష్ట్రంలో జరుగుతున్న తరీఖగానే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జరుగుతుంది

ప్రచారాల్లో భాగంగా అభివృద్ధి అనే పదాన్ని వాడుక భాషగా వాడుకుంటున్నారు

అభివృద్ధి చెందిన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం అనడం ఆస్యాస్పదం

కుల సంఘాలు కుళ్ళు రాజకీయాలు చేస్తున్నాయి

మత రాజకీయాలను పెంచి పోషిస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

విశ్వాసంతో ప్రజలు ఓటు వేస్తేనే ఆత్మ గౌరవం దక్కుతుంది

ఎవ్వని ప్రలోభాలకు లొంగకండి : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్) :

అబద్ధపు ప్రచారాలతో హొరెక్కుతున్న రాజకీయ వేడికి జూబ్లీహిల్స్ ప్రజలు తలోగ్గద్దని డాక్టర్ బరిగెల శివ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల పోరులో ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ నాయకులు అందరూ పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని పూర్తిగా విమర్శించారు.నాలుగు లక్షల ఓటర్లు కలిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రభుత్వం తరపున ప్రచారం చేయడానికి రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ జూబ్లీహిల్స్ లో మకాం వేశారన్నారు.ప్రతిపక్షానికి చెందిన ప్రధాన నేతలు మాగంటి సునితను గెలిపించడానికి తీవ్రంగా కష్టపడుతున్నారన్నారు.ఒకవైపు ఆర్థికంగా అన్ని విధాలుగా స్థిరపడ్డ కుటుంబాలు లెక్కలేనని కలిగి ఉన్న జూబ్లీహిల్స్ ప్రాంతం రాజకీయ నాయకులు చేస్తున్న అభివృద్ధి అనే ప్రచారానికి ఏ విధంగా స్పందిస్తారో చూడాలన్నారు.కుల సంఘాలు ఎవరికి వాళ్లే పలానా పార్టీలకు సహకరిస్తున్నామని వాళ్లకు సంబంధించిన ఓటర్లను జాతుల వారిగా విడగొట్టి తాకట్టుపెట్టే - మిగతా 2లో..

## జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

చిన్న ఏమరుపాటు కూడా పనికి రాదు

ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి

ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి

బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి

మంత్రులు, పార్టీ నేతలకు సిఎం దిశానిర్దేశం




6

## తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

2

ఆనాటి నియామకాలు చెల్లవంటూ హైకోర్టు తీర్పు



## ప్రధాని మోడీతో సరదాగా సాగిన క్రికెటర్ల సంభాషణ

చదువుకున్న స్కూళ్లకు వెళ్లి స్ఫూర్తి నింపాలని మోడీ సూచన

నూనె వాడకాలు తగ్గించేలా, ఒబిసిటీపైనా ప్రచారకర్తలుగా నిలవాని హితవు

6



## పతనావస్థలో ప్రజాసేవ

సాయం అందక చతికిలబడుతున్న ప్రజలు

కాలంతోపాటు ప్రజలకు సహాయం దక్కాల్సి ఉంది

ప్రజల అభివృద్ధికి చేయుతనివ్వని ప్రభుత్వాలు

ప్రజా సంక్షేమం నీరు కారుతుంది

అనుకున్న ఉద్యోగాలు సకాలంలో అందక అల్లాడుతున్న నిరుద్యోగులు

విద్యా విధానంలో పెను మార్పులు జరగడం లేదు

పేదలకు అందాల్సిన విద్యలో పెను విదాల కుట్రలు జరుగుతున్నాయి

డాక్టర్ బరిగెల శివ



2

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**గురుతర ధర్మానికి చిహ్నంగా అధ్యాపకుల రక్తదానం**



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

బి.ఎస్.రావు ఆకాల మరణం తీరని లోటు అని గుర్తించి, గురుతర ధర్మానికి చిహ్నంగా హన్మకొండ సి.ఓ.ఐ.పీ.ఎల్.స్నేహ నగర్ బ్రాంచ్ లో ఉపాధ్యాయులు రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి గొప్పతనాన్ని చాటుకున్నారు. భావితరానికి బాటాలు వేసే నవరత్నాల విద్యార్థులను తయారు చేసీ, సమాజానికి అందించే గొప్ప బాధ్యతను చేపట్టిన సంస్థల చైర్మన్ బి.ఎస్.రావు, మన మధ్యన లేకపోవడం కంటతడి పెట్టే బాధలను కల్పిస్తున్నప్పటికిని తనకున్న, అంకిత భావాన్ని మనం ఎప్పుడూ మర్చిపోకుండా వాటిని కొనసాగిస్తూ మరెన్నో సేవా కార్యక్రమాలు తలపెడుతూ బి.ఎస్ రావు గొప్పతనాన్ని కలకాలం నిలిచిపోయేలా కృషి జరపాలని ఆశిద్దాం. ఈ సందర్భంగా గురువారం బి.ఎస్ రావు సతీమణి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్పర్సన్ డాక్టర్. బి. ఝాన్సీ రాణి జన్మదినం సందర్భంగా గురువారం సి.ఓ ఐ.పీ.ఎల్ స్నేహ నగర్ బ్రాంచ్ లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేసి అద్యాపకుల అభిమానాన్ని చాటుకున్నారు. అత్యుత్తమమైన సేవ కార్యక్రమాల్లో రక్తదాను ఒకటిగా భావించాల్సి ఉంది. ఝాన్సీ రాణి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ, విద్యాభివృద్ధితో పాటు సేవాభివృద్ధిని కలిసికట్టుగా కొనసాగించి మహనీయుల జాబితాలో చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం. ప్రిన్సిపాల్ సురేఖ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానానికి మించిన గొప్పధానం మరొకటి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొని ఎక్కువ మొత్తంలో రక్తదానం చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,డిజిఎం, పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ, ఇన్చార్జులు ఉదయ్, ఆనంద్ శ్రీకాంత్, సీమా, అనూష, ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని బృందం పాల్గొన్నారు.

## ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి విక్రయాలను పరిశీలించిన కలెక్టర్ డా. సత్య శారదా

**వరంగల్, 6 నవంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి క్రయ విక్రయాలను జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా గురువారం పరిశీలించారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న పత్తి లావాదేవీలను, క్రయవిక్రయాలను ప్రత్యక్షంగా చూసిన అనంతరం మార్కెట్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా పత్తి ధర, మార్కెట్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఏనుమాముల మార్కెట్ యార్డ్లో పత్తి తడిసిందని ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా, రైతుల నుండి ట్రేడర్లు కొనుగోలు చేసిన తదుపరి పత్తి తడిసిందని, రైతులకు ఎలాంటి నష్టం జరగలేదని అన్నారు. రైతులకు నష్టం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, పత్తి గింజలు, బళ్ళు వర్షానికి తడవకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, తగినంత తార్పాలిన్లు (తాత్కాలిక కవర్లు) ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్ యార్డ్ అధికారులు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆమె స్పష్టం చేశారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అధికారులకు సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగించాలని, రైతులకు న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వర్షాల కారణంగా తడిసిన పత్తి నాణ్యతను దృష్టిలో ఉంచుకొని రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్యక్షులు రవీందర్ రెడ్డి, మార్కెట్ అంజిత్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

**ఆనాటి నియామకాలు చెల్లవంటూ హైకోర్టు తీర్పు**

**హైదరాబాద్,నవంబర్6(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకాలు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపి.. ఈ తీర్పును వెలువరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు.. తమ ఉద్యోగాలను కోల్పోయినట్లు అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకో వచ్చంటూ తెలంగాణ యూనివర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం.. అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నేపథ్యంలో దాఖలపై పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. స్జబెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

# ఎన్నికల ప్రచారాల్లో ఎన్నో అబద్ధాలు

మొదటి పేజీ తరువాయి




పరిస్థితికి దిగజారుతూ కుల పెద్దలమైన మేమే అన్ని చూసుకుంటామంటూ పార్టీలకు అమ్ముడుపోయి పార్టీ సిద్ధాంతాలకు ఎన్నికల కమిషన్ నియమాలకు విరుద్ధంగా ప్రకటనలు చేస్తూ ఓటర్లను అనేక రకాలుగా ప్రడోభాలకు గురి చేయిస్తూ రాజకీయ నాయకులతో వ్యాపారసంబంధాలను పెంచుకోవడం కోసం తీవ్రంగా తప్పులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ఓటర్లను కొనుక్కునే పరిస్థితికి రాజకీయ పార్టీలు దిగజారిపోవడం రాజకీయ ఎన్నికల ఆనవాయితీగా మారిపోయిందన్నారు. ఎంతమంది రాజకీయ నాయకులు వచ్చిన ఎన్ని ప్రభుత్వాలు మారిన రాజకీయపు ఎన్నికలు అనగానే గారడీ మాటల జోకుడుకు జెండాలు మోస్తూ ఇదే మా జీవితం ఇదే మా మద్దతు అని తెలుపుతూ రాజకీయ పార్టీలకు సహకరిస్తున్నామని ఎన్నికల ముందు ఎంతో ఉబ్బిపోతున్నారన్నారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంకా కుల రాజకీయాలు ఇంకా మత రాజకీయాలు పతాక స్థాయికి చేరుతున్నాయి తప్ప ఎన్నికల నియమాలకు రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఎన్నికల ప్రచారాలు గాని ఎన్నికలు గాని జరగకపోవడం ఓటర్లతో పాటు యావత్ ప్రజల దురదృష్టంగా భావించాలన్నారు. సుమారుగా నాలుగు లక్షల ఓటర్లు కలిగిన జూబ్లీహిల్స్ ఆర్థికంగా ఎంతో స్థిరపడి ఉన్నప్పటికిని ఇంకా అభివృద్ధి అనే పదంపై ఎందుకు ఆధార పడుతుందో ఎవరికీ అర్థం కావడం లేదన్నారు. ఇకనైనా ఓటర్లు మారకపోతే జరిగే నష్టం ఎప్పటికీ పూడ్చలేమన్నారు. ఉచిత పథకాలు అంటూ ఉచితంగా అభివృద్ధి అంటూ నాయకులు చేస్తున్న ప్రచారాలకు అలవాటు పడినట్లయితే ఓటర్ల ప్రాణాల మీదికి పెను ప్రమాదాలు వచ్చి పడతాయని అలాంటిది ప్రాణాలు పోతున్న పట్టింపు లేకుండా ఉండటం జూబ్లీహిల్స్ ప్రాంతానికి ఏమాత్రం మంచిది కాదన్నారు. కేవలం ఒకే ఒక్క ఉప ఎన్నికను ఇంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ ను ఓడించడానికి ఇంతగా ధన వ్యయంతో పాటు నాయకుల బలాన్ని పోగుచేస్తూ ప్రచారాలు చేస్తున్నారంటే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ పార్టీల ఉనికి తగ్గిపోతుందని స్పష్టమైన సాంకేతం వెల్లడవుతుందన్నారు. ప్రజల మనోభావాలను పూర్తిగా దెబ్బతీస్తూ భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల నిర్వహించడం ఎవరికీ మంచిది కాదన్నారు. ఒక్క సీటుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒరిగేది ఏమీ లేనప్పటికిని కేవలం బీఆర్ఎస్ పార్టీని గెలవనివ్వకుండా నిలువరించడానికి చేస్తున్న భారీ ఎత్తున ప్రయత్నాలను ప్రజలు ఈ విధంగా తిప్పికొడతారో వేచి చూడాలన్నారు. నిజాయితీగా చెప్పాలంటే రాష్ట్రమంతా కొనసాగుతున్న పరిస్థితులే జూబ్లీహిల్స్ ప్రాంతంలో కొనసాగుతూ ఉంటుండగా అభివృద్ధి అనే పదాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోస్యం చెప్పినట్లుగా వాడుకుంటుండడం సిగ్గుకరమన్నారు. ఓటర్ మహాశయులారా జూబ్లీహిల్స్ ప్రాంత అభివృద్ధి దాతలారా మీ తలరాతను మీరే మార్చుకుంటూ సూచించారు. జూబ్లీహిల్స్ ప్రాంతానికి సరియైన నాయకత్వాన్ని ఎన్నుకొని బలపరుచుకోవాలని రాజకీయ బెదిరింపులకు రాజకీయ ప్రలోభాలకు రాజకీయపరమైన అవసరాలకు ఏమాత్రం తలవంచకూడదని సూచించారు. జూబ్లీహిల్స్ ప్రజలు అత్యంత తెలివిగలవారని రాజకీయ పార్టీలు పలుకుతున్న మాటలకు అన్నిటికి క్షేత్రస్థాయిలో సమాధానం చెప్పబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పతనావస్థలో ప్రజాసేవ

**సాయం అందక చతికిలబడుతున్న ప్రజలు**
**కాలంతోపాటు ప్రజలకు సహాయం దక్కాల్సి ఉంది**
**ప్రజల అభివృద్ధికి చేయుతనివ్వని ప్రభుత్వాలు**
**ప్రజా సంక్షేమం నీరు కారుతుంది**
**అనుకున్న ఉద్యోగాలు సకాలంలో అందక**
**అల్లాడుతున్న నిరుద్యోగులు**
**విద్యా విధానంలో పెను మార్పులు జరగడం లేదు**
**పేదలకు అందాల్సిన విద్యలో పెను విదాల కుట్రలు**
**జరుగుతున్నాయి : డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

తెలుగు రాష్ట్రాల్లో ప్రజా సేవలు దినదినానికి మరుగున పడుతున్నాయని డాక్టర్ బరిగెల శివ తన ఆవేదన వ్యక్తపరిచారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు అనగానే ప్రతినిధులు వాడే పదం ఒక్కటే అదే అభివృద్ధి అని అవ హెళనచేశారు. ఒక్కొక్క మద్యంతర ఉప ఎన్నికల కొరకు వందలేసి నాయకులు పోగు చేయబడుతూ ప్రచారాల పేరుమీద తెగ అభివృద్ధిని కొనసాగిస్తున్నామంటూ అసత్య ప్రచారాలతో ప్రజలను మోసగిస్తూ హరివీర భయంకరమైన అబద్ధాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కల్పించబడుతున్న అరకోర ఉద్యోగాలు అమ్మకానికి పెట్టుకుంటుండగా ఫలితాల్లో సంభవిస్తున్న ఘాఢమైన లోపాలను ప్రభుత్వాలు గొప్పతనంలా ప్రచారం చేసుకుంటుండడం భరించడానికి సిగ్గుతనంగా భావించాలన్నారు. విద్యా విధానంలో సమూలంగా మార్పులు సంభవించాల్సి ఉంటుండగా అభివృద్ధికి చెందిన పెను మార్పులు జరగకపోవడంతో ప్రైవేటు విద్యాసంస్థల అభివృద్ధి పతాక స్థాయికి పెరిగిపోతూ ప్రభుత్వ విద్యాసంస్థల విద్యా విధానాలు పూర్తిగా అడుగంటిపోతూ కొనసాగుతున్నాయని దానికి ప్రధాన కారణం ప్రభుత్వాల నిర్లక్ష్యమేనని ప్రభుత్వ విద్య కోసం కేటాయించబడుతున్న నిధులను మంజూరు చేయకుండా ప్రభుత్వాలు ఆటంకపరుస్తుండడంతో విద్యా అంతరాయం కొనసాగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా అకాల వర్షంతో నష్టపోయిన కుటుంబాలను ప్రాంతాలవారీగా ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు వాటి సంగతినే మరిచిపోయారని తీవ్రంగా విమర్శించారు. రాజకీయ పదవులపై ఉన్న శ్రద్ధ ప్రజల సేవపై లేదని స్పష్టంగా తేలిపోతుందన్నారు. ప్రజల జీవన విధానం మెరుగుపడేదెన్నడంటూ ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆర్థిక సహాయం కోసం అల్లాడుతున్న వరద బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై లేదా అని నిలదీశారు. ఇరు రాష్ట్రాల సీఎంలు తీవ్రంగా నష్టపోయిన వరద బాధిత ప్రాంతాలకు చెందిన జిల్లాలను ఏరియల్ సర్వేలు నిర్వహించి నష్టపోయిన వరద బాధితులకు సహాయం అందించడం కొరకు కనీస నిధులను ప్రకటించకపోవడం మంజూరు చేయకపోవడం ఎంతో విచారకరమన్నారు. అదే తరహాలో ప్రజల్ని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులు వ్యాపారాలతో పైస సంపాదనలో పడి వాళ్లు పరేషాన్ అవుతుండడమే కాకుండా ప్రజల్ని కూడా పరేషాన్ చేస్తున్నారని తీవ్రంగా మందలించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజావాణిలకు స్పందన కరువవుతుందని ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతి పత్రాలకు ఎక్కడ పరిష్కారాలు లభించకపోవడంతో ప్రజల సమస్యలు కుప్పలకొద్ది పేరుకుపోతున్నాయని గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల్లో పల్లె ప్రాంతాలన్నీ చీకటిమయంలో మునిగితేలుతూ వీధిలైట్లు లేక అల్లాడుతున్నాయని దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. నాయకుల పనితీరు పట్ల ఇరు రాష్ట్రాల ప్రజలు తీవ్రమైన అసంతృప్తిలో ఉంటున్నప్పటికిని వాటన్నిటిని ప్రభుత్వాలు ప్రజాభివృద్ధి గానే భావిస్తూ ప్రజలకు చేయాల్సిన మేలును చేయకుండా అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఒక్క ఎన్నిక కోసం వందల మంది నాయకులు తిష్ట వేసి పోరాడుతుండడం ప్రజాసేవపై నమ్మకం లేకపోవడమేనని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో ప్రజాసేవ సాగుతుందా వ్యాపారాలు సాగుతున్నాయా ఎటు అర్థం కాకుండా పోతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజాసేవలను అవమానపరుస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ చూసినా ప్రభుత్వ కార్యాలయాలన్నీ అవినీతిమయంతో ఎగిసిపడుతున్నాయని వాటిని బాగు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలు ఎప్పుడో మరిచిపోయాయి అన్నారు. ప్రజలకు సహాయం చేయాల్సిన ప్రతి సందర్భంలో ప్రభుత్వ అధికారులు ఆధారాలను తారుమారు చేస్తూ ప్రజాసేవకు ఆటంకాలు కల్పిస్తుండటమే కాకుండా ప్రజాసేవకు విరుద్ధమైన ఆధారాలను తయారు చేస్తూ ప్రజాసేవను పూర్తిగా విగాతపరుస్తున్నారన్నారు. ప్రభుత్వాధికారులైన ప్రజాప్రతినిధులైన రాజకీయ నాయకులైన ప్రజలకు సహాయం చేయలేకపోయినా పరవాలేదు గాని ప్రజల జీవితాలను నాశనం చేయకండి అంటూ గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వాలు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అన్నారు. నిరుద్యోగులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఇంతటి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం ఎప్పుడూ చూసెరుగమన్నారు. ప్రజాసేవకు పూర్తి ఆటంకం కల్పిస్తున్నది కేవలం అవినీతి మాత్రమేనని దానిని నియంత్రించగలిగితే ప్రజాసేవను సజావుగా కొనసాగించుకోవచ్చునని ప్రస్తుతం ఉన్న సమయంలో అవినీతిని నియంత్రించే సత్తా ప్రభుత్వాల దగ్గర లేదని దానికి కారణంగా ప్రభుత్వాలే అవినీతిమయంలో మునిగిపోతుండగా ప్రభుత్వ అధికారులు మాత్రం మేమేం తక్కువ కాదంటూ రెచ్చిపోతున్నారని అన్నారు. ఇదంతా పసిగడుతుండగా ప్రభుత్వాలు చేస్తున్న పాలన పతనా వ్యవస్థలో పడిపోతుందని గుర్తు చేశారు.

## మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పట్ల ఎమ్మెల్యే నాగరాజు వ్యాఖ్యలు

**హైదరాబాద్, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు ముందు జరిగిన రాజకీయ బాణస్పతి నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మరియు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దిష్టిబిడ్డైన విమర్శలు ప్రస్తావించారు. నాగరాజు తెలపినట్లు, కేటీఆర్ మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన తెలంగాణకు పట్టిన చీడపురుగులు మీరే" అని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏకవచనపద్యంతో సంబోధించడం, ఆయన మగతనాన్ని ప్రశ్నించే స్థాయికి కేటీఆర్ ఆలేదు అని ఆయన విమర్శించారు. నాగరాజు చెప్పారు ః ముఖ్యమంత్రి దమ్ము, ధైర్యం 2023 ఎన్నికల్లోనే నిరూపించుకున్నారు. మా నాయకుడు ప్రజల ఆశీర్వాదంతో ప్రజాస్వామ్య పాలనకు నాందీ పలికారు. కౌశిక్ రెడ్డి పై కూడా మంత్రి నాగరాజు తీవ్ర మార్పు లేని వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్లో మున్సిపల్ శాఖను దశాబ్దం నడిపించాక కూడా డ్రెయినేజ్, రోడ్లు, నీటి సమస్యలను పరిష్కరించలేకపోయారని, ఇలాంటి పాలకులు రాష్ట్రాన్ని దోచారు అని అన్నిచ్చారు. కౌశిక్ రెడ్డిపై వ్యక్తిగత ప్రశ్నార్థక వ్యాఖ్యలు కూడా చేశారు ః పాడి కౌశిక్ రెడ్డి నాకు ఓటు వేయకుంటే నా శవయాత్రకు రావాలని హుజూరాబాద్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఓట్లు వేయించుకున్నావ్. నేడు పిచ్చికుక్కల ప్రవర్తన చేయడం అనుచితం. నీ బతుకు చెడ్డ ఎమ్మెల్యే స్థాయిలో మాట్లాడడం తగదు" అన్నట్లు అన్నారు. అంతేకాక, నాగరాజు వ్యాఖ్యలలో కొన్ని ఘోర రుచినిచ్చే భాషా ఎంపికలు కూడా ఉన్నాయి ః బిడ్డ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడేలా, ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి" వంటి హెచ్చరికలు చేశారు. ప్రజాక్షేత్రంలో రాజకీయ నాయకులు ఆదర్శంగా ఉండాలన్నారు. నాగరాజు చివరగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి సూచిస్తూ, రానున్న ఉప ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని ప్రజలు ఘన విజయం సాధింపజేస్తారు" అని ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్తి వివాదాస్పద వ్యాఖ్యలపై కేటీఆర్ లేదా కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానాలేదు. రాజకీయ వేదికలు మరియు ఎన్నికల పరిణామాలు ఈ వ్యాఖ్యల నేపథ్యంలో మరింత ఉద్రిక్తతకు దారితీసే అవకాశముంది.



# మహిళా డెయిరీ ఏర్పాటుకు అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలి





**త్వరలో నడికూడ, పరకాలలో బీఎంసీ ఏర్పాటు చేసి పాలు, పాల ఉత్పత్తుల విక్రయాలు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి వివిధ శాఖల అధికారులు, మహిళా డెయిరీ నిర్వాహకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష**

**హన్మకొండ, నవంబర్ (జై భీమ్ న్యూస్)**


పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు సంబంధించిన అన్ని అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి దామెరలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతుల ప్రక్రియ, నిర్వహణ, తదితర అంశాలపై డిఆర్డిఓ, సహకార, పశు సంవర్ధక శాఖల అధికారులతో పాటు మహిళా డెయిరీ నిర్వాహకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతులు, రిజిస్ట్రేషన్, పశు సంపద, ప్రాథమిక సభ్యత్వాల నమోదు, డెయిరీ నిర్వహణ, తదితర అంశాలను ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులు, డెయిరీ నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ కి పూర్తిస్థాయి బైలాస్ ను అధికారులు త్వరగా రూపొందించాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. మహిళా డెయిరీ కి గ్రామాల నుండి పాల సేకరణ మొదలుకొని బ్రాంచ్ మిల్క్ సెంటర్లకు, అక్కడినుండి డెయిరీకి తరలింపు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఇప్పటికే సంఘాలలోని సభ్యులకు ములుకనూరు డెయిరీలో శిక్షణ కార్యక్రమాలను ఇప్పించినట్లు తెలిపారు. త్వరలోనే నడికూడ, పరకాల మండలాలలో బ్రాంచ్ మిల్క్ సెంటర్ లను ప్రారంభించి వాటి ద్వారా మహిళా డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను విక్రయించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కో మండలంలో బీఎంసీలను ప్రారంభిస్తూ మహిళా డెయిరీని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికతో సాగుతున్నట్లు పేర్కొన్నారు. మధిర కంటే పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. పరకాల మహిళా డెయిరీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు దూరదృష్టితో, నిర్దిష్టమైన ప్రణాళికలతో ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మార్కెట్లో ఉన్న ఇతర డెయిరీల ఉత్పత్తులు ఏవిధంగా విజయవంతంగా సాగుతున్నాయనే అంశాలపై అధ్యయనం కూడా చేసినట్లు పేర్కొన్నారు. సబ్సిడీపై ఎస్సీ ఎస్టీ బీసీ పాడి రైతులకు గేదెలను ఇప్పించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండు రోజుల్లో ప్రస్తుతం సభ్యత్వం ఉన్న 21 మంది ఆధార్ కార్డులు అందజేయాలని, ఫీజుబిలిటీ రిపోర్ట్ త్వరగా అందజేస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుందన్నారు. డెయిరీ నిర్వహణను సొసైటీ లోని మహిళలే నిర్వహణ బాధ్యతలు చేపడితే బాగుంటుందని, డెయిరీ ఆపరేషన్స్ లో ప్రాసెసింగ్, క్వాలిటీ చెకింగ్, తదితర అంశాలను అనుభవం ఉన్నవారితో ప్రారంభించాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటు నేపథ్యంలో మూడు వేల యానిమల్స్ కావాల్సి ఉండగా, ఎక్కడ లభిస్తాయనే వివరాలతో కూడిన ప్రతిపాదనలు పశుసంవర్ధక శాఖ అధికారులు రెండు రోజుల్లో అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హనుమకొండ డి.ఆర్.డి.ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, ఇతర అధికారులతో పాటు మహిళా డెయిరీ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఘనంగా ప్రారంభమైన జనజాతీయ గౌరవ పక్ష వారోత్సవం

**హన్మకొండ, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన వీరుడు శ్రీభగవాన్ బిర్సా ముండా గారి 150వ జయంతి సందర్భంగా పాఠశాలల్లో జనజాతియా గౌరవ పక్షవారోత్సవం (జనజాతీయ గౌరవ పక్వ్వారా ) కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ పక్షవారోత్సవాన్ని నవంబర్ 4 నుంచి 15 వరకు ప్రతి రోజు పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలుగా నిర్వహించాలని గౌరవ అదనపు కలెక్టర్ మరియు ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారి వెంకట్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో గిరిజనుల చరిత్ర, సంప్రదాయాలు, సంస్కృతి, జీవన విధానం, వారసత్వం గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి పాఠశాల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు గిరిజన వీరుల త్యాగాలు, దేశ స్వాతంత్ర్య పోరాటంలో వారి పాత్రను తెలుసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రార్థన సమయంలో పక్షవారోత్సవం ప్రారంభాన్ని ప్రకటించి, గిరిజన కళల చిత్రాలు గీయడం, సంగీతం, కథా, నాటక పోటీలు నిర్వహించడం మొదటి రోజు కార్యక్రమాలుగా నిర్వహిస్తున్నారు. తరువాతి రోజుల్లో స్థానిక గిరిజన నాయకులను పాఠశాలలకు ఆహ్వానించి వారిచేత సంస్కృతి, చరిత్ర వివరించడం, వ్యాస రచన పోటీలు, గిరిజన నాటకాలు, వీధి నాటకాలు ప్రదర్శించడం, గిరిజన ప్రదర్శనశాల సందర్శన, గిరిజన వంటకాలతో సామూహిక భోజనాలు, ఆవాసాల సందర్శన వంటి అనేక కార్యక్రమాలు జరగనున్నాయి. పక్షవారోత్సవం చివరి రోజు నవంబర్ 15న పాఠశాలల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించనున్నారు. అలాగే ఎన్.సి.ఈ.ఆర్.టీ రూపొందించిన లఘు చిత్రం ప్రదర్శించడంతో పాటు బిర్సా ముండా జీవిత చరిత్ర, ఆదివాసీ హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం గురించి విద్యార్థులకు వివరించనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో గిరిజనుల సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని, అన్ని పాఠశాలలు తమ కార్యక్రమాల వివరాలను నిర్దేశిత గూగుల్ షీట్‌లో నమోదు చేయాలని విద్యాధికారి వెంకట్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మరిన్ని వివరాలకు కమ్యూనిటీ మోబిలైజింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి (ఫోన్: 9603672289) ను సంప్రదించవచ్చని తెలిపారు.

# వరద ముంపు నివారణకు పటిష్ట చర్యలు : కలెక్టర్ డా. సత్య శారద





**వరంగల్, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

వరద ముంపు సమస్యల నివారణకు పటిష్ట కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. గురువారం ఆమె బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి వరంగల్ నగరంలోని చిన్న వడ్డేపల్లి చెరువు పరిసరాలు, లక్ష్మి గణపతి కాలనీ, ఎల్బీ నగర్ అంబేద్కర్ నగర్ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ముంపు సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలి అని ఇరిగేషన్, రెవెన్యూ, మునిసిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక డ్రెయినేజీ వ్యవస్థలను సమీక్షించి, నీటి ప్రవాహ మార్గాలను తక్షణమే సరిచేయాలని సూచించారు. కలెక్టర్ సత్య శారద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల సమస్యలను నేరుగా విని, వెంటనే ఉపశమన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ సురేష్ జోషి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎం.హెచ్.ఓ. డా. రాజేష్, ఇరిగేషన్ ఈఈ కిరణ్, బల్దియా ఈఈ సంతోష్ బాబు, డీఈ హర్షవర్ధన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై రోడ్డెక్కిన ప్రైవేట్ యాజమాన్యాలు

**డిగ్రీ, పీజీ కాలేజీల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్. సుందర్ రాజ్ యాదవ్ నేతృత్వంలో హనుమకొండలో ఆందోళన**






**హనుమకొండ/సుబేదారి, 6 నవంబర్ (జై భీమ్ న్యూస్)**

ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు బుధవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. డిగ్రీ అండ్ పీజీ కాలేజీల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్. సుందర్ రాజ్ యాదవ్ నేతృత్వంలో కళాశాలలకు తాళం వేసి, హనుమకొండ కలెక్టరేట్ ఎదుట రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వరంగల్%–%హైదరాబాద్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించిన యాజమాన్యాలు, ప్రభుత్వ తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి, కళాశాలలను ఆదుకోండి అంటూ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. ఈ ఆందోళనతో కలెక్టరేట్ పరిసరాల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. తరువాత సుందర్ రాజ్ యాదవ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరిష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుందర్ రాజ్ యాదవ్, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ కళాశాలలు బంద్ పాటిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నామని, కానీ బకాయిలు పేరుకుపోవడంతో యాజమాన్యాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని తెలిపారు. అధ్యాపకులకు జీతాలు, భవనాల అద్దెలు, కరెంటు బిల్లులు, యూనివర్సిటీ రుసుములు చెల్లించడానికి కూడా నిధులు లేవు. అప్పులు చేసి కళాశాలలు నడిపిస్తున్నాము. ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల విద్యా రంగం కుదేలవుతోంది అని సుందర్ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. “ఆ వర్గాల మద్దతుతో గద్దెనెక్కిన ప్రభుత్వం వారి పిల్లల విద్య పట్ల చిత్తశుద్ధి లేకుండా ప్రవర్తిస్తోంది అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను విడుదల చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని సుందర్ రాజ్ హెచ్చరించారు. విద్యార్థుల సహనం నశిస్తే పరిణామాలు ప్రభుత్వం భరించలేనివిగా మారతాయి అని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ, పీజీ కాలేజీల అసోసియేషన్ ట్రెజరర్ వేణుమాధవ్, సంజీవ్ రెడ్డి, నారాయణ రెడ్డి, కృష్ణమోహన్, హరేందర్ రెడ్డి, శ్రీనివాస్, టీచింగ్ స్టాఫ్‌తో పాటు అనేక కాలేజీల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

**హన్మకొండ, నవంబర్ 6(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబరు 3న జరగనున్న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ స్థాయిలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పురస్కారాలు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంలో హనుమకొండ జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి దివ్యాంగులు, వారి సేవా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యాసంస్థలు, మరియు సంస్థలు ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ నవంబర్ 12, సాయంత్రం 5 గంటల వరకు అని తెలిపారు. దరఖాస్తు ఫారాలు, నిబంధనలు, మరియు ఇతర వివరాలు https://wdsc.telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ, కలెక్టర్ కార్యాలయం, నెం.1 బ్లాక్, హనుమకొండలో సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తులను సమయానికి సమర్పించి దివ్యాంగుల దినోత్సవం పురస్కారాల ఎంపికలో పాల్గొనాలని అధికారి కోరారు.

# కూకట్‌పల్లిలో రేషన్ బియ్యంలో కోత : లబ్ధిదారుల ఆగ్రహం

**హైద్రాబాద్, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

కూకట్‌పల్లి పరిధిలోని లక్కీ బార్ సమీపంలోని రేషన్ షాపు (నంబర్ 3384091)లో లబ్ధిదారులకు ఇవ్వాల్సిన బియ్యంలో కోత విధిస్తున్న ఘటన వెలుగుచూసింది. లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్ణయించిన 24 కిలోల బదులు కేవలం 22 కిలోల బియ్యం మాత్రమే ఇస్తున్నారని స్థానికులు ఆరోపించారు. లబ్ధిదారులు ఈ విషయంపై డీలర్‌ను ప్రశ్నించగా, మేము అలాగే ఇస్తాము, సంచుల్లో తక్కువగా వస్తుంది. నచ్చకపోతే తీసుకోకు” అని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. దీంతో అక్కడ ఉన్న ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే ఉచిత బియ్యంలో ఇలా కోత విధించడం పేదల హక్కులపై దెబ్బ అని లబ్ధిదారులు మండిపడ్డారు. రేషన్ డీలర్ల అక్రమాలు, అవినీతిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో, ఈ ఘటనపై ఆహార భద్రతా శాఖ అధికారులు తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మా ప్లాట్లు మాకిచ్చిన హైడ్రాకు థాంక్స్






## హైడ్రాకు మద్ధతుగా ర్యాలీలు నిర్వహించిన కాలనీవాసులు

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

అప్పటి రోజులు గుర్తుకు వస్తుంటే భయమేస్తోంది. ఆ భయాన్నిపారదోలి.. మా ప్లాట్లు మాకు వచ్చేలా చేసిన హైడ్రాకు ధన్యవాదాలు అంటూ పోచారం మున్సిపాలిటీలోని దివ్యానగర్ లేఔట్‌లోని 2218 మంది ప్లాట్ యజమానులు చెబుతున్నారు. హైడ్రాకు ఎన్నిసార్లు థాంక్స్ చెప్పినా సరిపోదు. అందుకే నేడు కూడా ర్యాలీ నిర్వహించి ధన్యవాదాలు చెబుతున్నామని.. గురువారం ర్యాలీ నిర్వహించిన సందర్భంగా తెలిపారు. వాస్తవానికి రహదారుల ఆక్రమణ, పార్కుల దురాక్రమణను హైడ్రా తొలగించింది. కాని మాకదే పెద్ద మేలు అయ్యింది. అడ్డుగోడలు తొలగడంతో మా ప్లాట్లకు మేము వెళ్లడానికి వీలు కుదిరిందంటూ నాటి పరిస్థితులను గుర్తు చేశారు. హైడ్రా గాని రంగంలోకి దిగకపోతే.. రహదారులు, పార్కులు మాయమై.. తమ ప్లాట్లు ఎక్కడ ఉన్నాయో గుర్తించలేని పరిస్థితి అంటూ హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది జనవరి నెల 25వ తేదీన దాదాపు 200 ఎకరాల్లో 2218 ప్లాట్లుగా విస్తరించిన దివ్య లేఔట్ చుట్టూ 4 కిలోమీటర్ల మేర నిర్మించిన ప్రహరీని హైడ్రా తొలగించింది. అప్పుడు సంబరాలు చేసుకున్నాం. ప్రహరీ నిర్మించి తమ ప్లాట్లలోకి వెళ్లకుండా నల్లమల్లారెడ్డి ఆంక్షలు విధించడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితుల్లో హైడ్రాను ఆశ్రయించామని అప్పటి రోజులు గుర్తు చేసుకున్నారు. నల్లమల్లారెడ్డి కోటగోడలు, అడ్డ గోడలు బద్దలు కొట్టి 2218 మంది ప్లాట్లకు విముక్తి కల్పించిన హైడ్రాకు ధన్యవాదాలంటూ మరో సారి ర్యాలీ నిర్వహించి అదే లే ఔట్‌లో సమావేశమయ్యారు ప్లాట్ యజమానులు. హైడ్రాకు మరోసారి ధన్యవాదాలంటూ నినదించారు.

**గోడ కూలింది.. కాలనీలకు దారి దొరికింది..**

4 కిలోమీటర్ల మేర ఉన్న భారీ ప్రహరీని కూల్చి వేయడంతో.. ఏకశిలా లే ఔట్, వెంకటాద్రి టౌన్‌షిప్, సుప్రభాత్ వెంచర్ -1 , మహేశ్వరి కాలనీ, కచ్చవాణి సింగారం, ఏకశిలా - పీర్జాదిగూడ రోడ్డు, బాలాజీనగర్, సుప్రభాత్ వెంచర్ -4 , వీజీహెచ్ కాలనీ, ప్రతాప్ సింగారం రోడ్డు, సుప్రభాత్ వెంచర్ - 2, 3, సాయిప్రియ, మేడిపల్లి, పర్వతపురం, చెన్నారెడ్డి కాలనీ, హిల్స్ వ్యూ కాలనీ, ముత్తెల్లిగూడ నివాస ప్రాంతాలకు దారి దొరికిందని ఆయా ప్రాంతాల నివాసితులు సంతోషం వ్యక్తం చేశారు. తమ ప్లాట్‌ను తామే చూడాలన్నా, వేరే వాళ్లకు చూపాలన్నా.అనుమతి ఉండేది కాదు.. నల్లమల్లారెడ్డి నిర్దేశించిన సమయంలోనే రావాల్సి ఉంటుందని.గేటు దగ్గర ఎంట్రీ పుస్తకంలో వివరాలన్నీ రాసిన తర్వాత వారికి ఇష్టమైతే వదిలేవారు.. లేదంటే లేదు.. ఏమాత్రం వారిని ప్రశ్నించినా అక్కడివారు తమను కొట్టి పంపించేసేవారు అని హైడ్రా రాక ముందు రోజులను గుర్త చేసుకున్నారు. అలాగే మిర్జాలగూడ మున్సిపాలిటీలోని పర్వతాపురంలో ముస్లిం, క్రిస్టియన్ మతస్తుల శ్మశానవాటికలను కూడా అక్కడి వారు కబ్జా చేయగా హైడ్రా వచ్చి విడిపించిందని పలువురు స్థానికులు దివ్యానగర్ లేఔట్‌లోని ప్లాట్ యజమానులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లాలో విద్యాశాఖ సమీక్ష సమావేశం



**హన్మకొండ, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

జిల్లా విద్యాశాఖ అధికారి (ఎఫ్ఏసి) ఏ. వెంకట్ రెడ్డి అధ్యక్షతన గురువారం డీఈఓ కార్యాలయంలో సమావేశం జరిగింది. జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులతో కలిసి ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్, యూ - డైస్ సమీక్ష, అలాగే పాఠశాలల పరిసర ప్రాంత పరిశుభ్రత అంశాలపై సమగ్ర చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు అనగా నవంబర్ 7, 2025 ఉదయం 10 గంటలకు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలతో పాటు కార్యాలయాలలో కూడా సామూహికంగా వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం వందేమాతరం పాట 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్నదని తెలిపారు. సమీక్షా సమావేశంలో హనుమకొండ జిల్లాకు చెందిన 14 మండలాల విద్యాశాఖ అధికారులు మరియు జిల్లా విద్యాశాఖలోని అన్ని కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు




**కరీంనగర్, కొత్తపల్లి, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాలలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, క్రీడల ద్వారా దేశాల మధ్య సత్సంబంధాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. యువతలో క్రీడలపై పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో ఉంచుకొని, అల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రతి ఏడాది వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ క్రీడా పోటీలను నిర్వహించి విద్యార్థులకు అవసరమైన వనరులను అందిస్తున్నాయని తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లోని జడ్పిహెచ్ఎస్ మైదానంలో నిర్వహించిన ఎస్.జీ.ఎఫ్ జోనల్ స్థాయి హాకీ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు మెరిసి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం గర్వకారణమని ఆయన అన్నారు.

**రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు...**

అండర్-14 బాలురు విభాగంలో ఏ. కృతిక్ పటేల్, కే. జయంత్, అండర్-14 బాలికలు విభాగంలో కే. యుక్త, ఏ. నైనికా రెడ్డి, ఆకుల ఆశ్రిత, అండర్-17 బాలురు విభాగంలో ఏం. రితిక్ రెడ్డి, జి. అక్షిత్, అండర్-17 బాలికలు విభాగంలో కే. సాన్విక, జే. వర్షిక. విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో సత్కరిస్తూ రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రామోజీ గ్రూప్ చైర్మన్ సీహెచ్ కిరణ్

**హైద్రాబాద్, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని రామోజీ గ్రూప్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్. కిరణ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 16న జరగనున్న రామోజీ గ్రూప్ ఫౌండేషన్ డే వేడుకల్లో భాగంగా నిర్వహించబడే రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఆహ్వానాన్ని స్వీకరించి రామోజీ గ్రూప్ ఫౌండేషన్ డే కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



## సింగరేణి సింహం దాసరి రమణారెడ్డి 31వ వర్ధంతి

సిపిఐ తాండూర్ మండల కమిటీ నివాళులు



**తాండూర్, మంచిర్యాల జిల్లా, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

సింగరేణి సింహంగా ఖ్యాతిగాంచిన అమరజీవి కామ్రేడ్ దాసరి రమణారెడ్డి 31వ వర్ధంతి సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ వద్ద సిపిఐ తాండూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దాసరి రమణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి స్మరణ చేశారు. సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ ు దాసరి రమణారెడ్డి సాధారణ రైతు కుటుంబంలో పుట్టి, విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులయ్యారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)లో చురుకుగా పాల్గొని అనేక ఉద్యమాలను నడిపారు. 1981లో సింగరేణి కంపెనీలో ఉద్యోగిగా చేరి, ఏఐటీయూసీ ఆధ్వర్యంలోని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌లో కార్మికుల హక్కుల కోసం పోరాడారు. ఆయన కృషితో కార్మికుల మదిలో చిరస్థాయిగా నిలిచారు" అని గుర్తుచేశారు. 1985లో గోలేటి సిపిఐ శాఖ కార్యదర్శిగా, 1991లో రెబ్బెన మండల కార్యదర్శిగా, అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకునిగా ఎదిగి, తాడిత పీడిత ప్రజల హక్కుల కోసం అహర్నిశలూ పోరాటం చేశారు. కానీ 1994 నవంబర్ 5న ద్వేషపూరిత దాడిలో ప్రాణాలు కోల్పోయారు అని బానేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు సాలి గామ సంతోష్, తాండూర్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసాల నాగరాజు, కిష్టంపేట శాఖ కార్యదర్శి కెమెరా దుర్గయ్య, నీలాయపల్లి శాఖ కార్యదర్శి ఎడ్ల గోపాల్, కాసిపేట శాఖ కార్యదర్శి భోగి కృష్ణ, చంద్రపల్లి శాఖ కార్యదర్శి కొండ సాయికుమార్, మాదారం 3 ఇంక్లైన్ శాఖ కార్యదర్శి కురిసింగ తిరుపతి, కిష్టంపేట సహాయ కార్యదర్శి మీసాల సన్యాసి, తాండూర్ శాఖ కోశాధికారి కరవేన కళావతి, కంబాల చందు, ఇందారపు పోశం, రాచర్ల అజయ్, పుప్పాల అశోక్, ఊరడి లక్ష్మణ్, కోయ సురేష్, తోడేటి వెంకటి, ఊరడి రవి, గుమ్ముల లక్ష్మణ్, నశీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ యూనివర్సిటీలో ర్యాగింగ్ వ్యవహారం

### సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డిపై సస్పెన్షన్ వేటు

**తిరుపతి,నవంబర్6(జై భీమ్ న్యూస్):**

తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ర్యాగింగ్ వ్యవహారం సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డిపై సస్పెన్షన్ వేటుకు దారితీసింది. విద్యార్థినుల ఫిర్యాదుపై యాంటీ ర్యాగింగ్ కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. ఆ నివేదిక ఆధారంగా విశ్వనాథరెడ్డిని తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి నుంచి తుది ఆదేశాలు అందిన తర్వాత తదుపరి చర్యలకు ఉపక్రమిస్తామని పేర్కొన్నారు. విశ్వనాథరెడ్డి తమను ఇంట్రాక్షన్ సెషన్ పేరుతో ర్యాగింగ్ చేయించారని.. సైకాలజీ మొదటి సంవత్సరం విద్యార్థినులు ఈనెల 3న లిఖిత పూర్వకంగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థినులు వారి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నేతలతో కలిసి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.

## పత్తి కొనుగోళ్లపై సీసీఐ పరిమితిని వెనక్కి తీసుకోవాలి : బికెఎంయూ డిమాండ్




**వరంగల్, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో రైతులు పండించిన పత్తి పంట కొనుగోళ్లపై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) విధించిన పరిమితిని తక్షణమే ఎత్తివేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదునూరి వెంకట్రాజం డిమాండ్ చేశారు. హన్మకొండ బాలసముద్రంలో గురువారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఒక ఎకరానికి కేవలం ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేస్తామనే సీసీఐ నిర్ణయం రైతులకు తీవ్ర అన్యాయం" అని విమర్శించారు. రైతులు కష్టపడి పండించిన మిగతా పత్తిని మధ్యదళారీలకు తక్కువ ధరకే అమ్మక తప్పడం లేదని తెలిపారు. మధ్యదళారీల ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం రైతుల పక్షానా, వ్యాపారుల పక్షానా ఉందో స్పష్టంగా చెప్పాలని వెంకట్రాజం డిమాండ్ చేశారు. రైతులకు మేలు చేయాలంటే సీసీఐ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు కొట్టేపాక రవి, అల్వాల రాజు, దొమ్మటి ప్రవీణ్, మాదాసి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో అసంక్రమిత వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**నర్సంపేట, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆదేశాల మేరకు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ గురువారం భానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నర్సంపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అసంక్రమిత, సంక్రమిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించారు. హైపర్ టెన్షన్, మధుమేహం, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు వంటి అసంక్రమిత వ్యాధులు రాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని సూచించారు. వ్యాధులు నిర్ధారణ అయిన వెంటనే వైద్య సిబ్బంది సూచనల మేరకు చికిత్సలు తీసుకోవడం ఎంతో ముఖ్యం అని చెప్పారు. వర్షాకాలంలో వ్యాపించే మలేరియా, ఫైలేరియా, చికెన్‌గునియా, డెంగ్యూ, మెదడువాపు, తీవ్రమైన విరోచనాలు వంటి వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, పరిశుభ్రమైన నీరు మరియు ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలకు వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం కృషి చేస్తోందని, అవసరమైతే సిబ్బందిని సంప్రదించి సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకురాలు వసంత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.



# కేయూలో ర్యాగింగ్ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి: పి.డి.ఎస్.యు




**ర్యాగింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం**

**హన్మకొండ, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీలో ర్యాగింగ్ ఘటనలు జరగకుండా అధికారులు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) డిమాండ్ చేసింది. గురువారం పి.డి.ఎస్.యు ప్రతినిధి బృందం యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంను కలసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు కేయూ ప్రధాన కార్యదర్శి వి. కావ్య, ఉపాధ్యక్షురాలు పి. అనూష మాట్లాడుతూ ం పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులు సీనియర్ విద్యార్థుల చేత ఇంటరాక్షన్ (ఐసీ) పేరిట వేధింపులకు గురయ్యే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితులు రాకుండా యూనివర్సిటీ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి విభాగంలో అధ్యాపకుల సమక్షంలోనే పరిచయ కార్యక్రమాలు నిర్వహించాలని, ఉపాధ్యాయుల అనుమతి లేకుండా జరిగే ఏ రకమైన వేధింపులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే, యూనివర్సిటీ హాస్టళ్లలో సంబంధిత జేడీలు, సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని, కొత్తగా చేరిన విద్యార్థులకు పూర్తి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ర్యాగింగ్ దుష్పరిణామాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను కూడా చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ ం యూనివర్సిటీ పరిధిలో ర్యాగింగ్‌ను అసలు ఉపేక్షించం. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు గణేష్, శ్రీజ, రాము, సాధన, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులను, ఎంపిటీసీలను, ఎంపీపీలను గెలిపించి హుజురాబాద్‌ను పూర్వ వైభవానికి తీసుకెళ్లిస్తా : ఈటల రాజేందర్



**కమలాపూర్ (హుజురాబాద్), నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరంగా కమలాపూర్ మండల కేంద్రంలో బీజేపీలో చేరిన స్థానిక నేతలు, కార్యకర్తల సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, ఎంపీ ఈటల రాజేందర్ స్థానిక ప్రజల్ని ఏకమై నియోజకవర్గాన్ని పునరుద్ధరించాల్సిన ఆహ్వానం ఇచ్చారు. సభలో మాట్లాడిన ఈటల రాజేందర్ చెప్పారు ం సర్పంచ్లను, ఎంపీటీసీలను, ఎంపీపీలను, జెడ్పిటీసీలను గెలిపించి ఇవ్వండిబీ హుజురాబాద్‌కు పూర్వ వైభవం తీసుకుని వస్తాను. ఈ సమస్యలన్నీ తీర్చే బాధ్యత నాకు ఉంది. గతంలో చేసిన పనులను గుర్తుచేసుకుంటూ ఆయన జరిగింది చేసిన రోడ్లు, బ్రిడ్జిలు, విద్యా, విద్యార్థుల విషయాలలో ఎడ్యుకేషన్ హబ్ గా కమలాపూర్ అభివృద్ధి చేసిన విషయాలు గుర్తుచేశారు. గతంలో హుజురాబాద్ ప్రజలు ప్రతిష్టకు తగ్గ స్థాయిలో ఉన్నారని, కానీ ఆయన ఆధ్వర్యంలో అమలు చేసిన పనుల కారణంగా ఒక ఆశయం తెరిపిల్లిందని గుర్తుచేశారు. గతంలో ఎన్నికల్లో ఓటు పడిపోయినా కూడా మాల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో ఎంతో మోయే మెజారిటీతో గెలిచిన విషయం, మూడు తరాల వారితో ఆయన అనుబంధం ఉందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం స్థానిక సంస్థల ద్వారా ప్రతినిధులను గెలిపించడం ద్వారా మాత్రమే ఊర్లు తిరిగి ప్రగతికి రానని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆయన మరింత పేర్కొన్నారు ం నేను వచ్చిన తర్వాత గ్రామాల్లో పలు సబ్‌స్టేషన్లు, రోడ్లు, బ్రిడ్జిలు ఏర్పడినట్లుగా ఎన్నో మానవీయ పనులు జరిగాయి. ప్రజలకు అవసరమైన నిధులను తీసుకొస్తేనే ప్రజల జీవనోన్నతి సాధ్యమవుతుంది. అందుకే స్థానిక సంస్థల ఎన్నికలు ఉచితంగా, బలంగా ప్రచారానికి నేను వస్తానుబీ మీకు అన్ని పనులు చేయించి పెట్టే బాధ్యత నాది. సభలో హాజరైన స్థానికులు, బీజేపీలో చేరిన నాయకులు కూడా ఈటలపై ఆనందం వ్యక్తంచేశారు. కమలాపూర్ వాసులు మాట్లాడుతూ, ఇలాంటి నాయకుని ఓడించి మేమంతా తప్పు చేశామని భావిస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి తప్పు మళ్లీ జరగనీయమన్నారు, ఈటల మీతో ఉన్నారనే బాధ్యత పంచుకుంటున్నాం అని అన్నారు. సభలో కమలాపూర్, జమ్మికుంట, గోపాలపూర్ తదితర గ్రామాల నాయకులు, బండి రైటర్లు, ప్రాంతీయ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈటల రాజేందర్ సందర్భంలో ప్రభుత్వ పథకాల గురించి, దళిత బంధు, ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ కార్యక్రమాలపై చేసిన పాత్రను కూడా గుర్తుచేశారు. ఆయన కాలంలో హుజురాబాద్ పరిధిలో లభించిన అనేక మీలురాళ్ళు, నిధుల లభ్యత గురించి వివరిస్తూ ప్రజలను ఎంపికలో ఆపై జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## ఏబీవీపీ నూతన కళాశాల కమిటీ ఎన్నిక




**హన్మకొండ, 6 నవంబర్ (జై భీమ్ న్యూస్)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ విభాగ్ సంఘటన మంత్రి పృథ్వీరాజ్ పాల్గొని, కళాశాల అధ్యక్షులుగా రచ్చసరయు, ఉపాధ్యక్షులుగా వడ్లకొండ ధనలక్ష్మి, అవనగంటి శ్రీవేణి, కార్యదర్శిగా ఒంటెల వీక్షిత, సంయుక్త కార్యదర్శిగా గాజుల పూజిత, చెక్క వర్ష, గాడి శ్రావ్య, కేలో భారత్ కన్వీనర్ గా తీగల సాయి వర్షిని, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా శ్యామల శ్రీవన్యా, కళామంచి కన్వీనర్ గా మాచర్ల గీతాంజలి, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ గా దుంప అశ్వితను ఎన్నుకోవడం జరిగింది. తదనంతరం పూర్వ రాష్ట్ర కార్యదర్శి అంబాల కిరణ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడినటువంటి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి రాబోవు రోజుల్లో ముందుండి పోరాటం చేసి విద్యార్థుల పక్షాన నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ, కార్యదర్శి జ్ఞానేశ్వర్, యూనివర్సిటీ ఇంచార్జ్ డాక్టర్ నిమ్మల రాజేష్ ,వరంగల్ మహానగర ఉపాధ్యక్షులు డాక్టర్ ఆగపాటి రాజకుమార్ గారు, పూర్వ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు మెరుగు సాయికుమార్, శివ, జాయింట్ సెక్రెటరీ హరికృష్ణ, సతీష్ తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

## బీజేపీ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందించిన శరత్ కుమార్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం దోమ మండలం, బొంపల్లి గ్రామానికి చెందిన ముద్దం శ్రీనివాస్ యాదవ్, గత 2 సంవత్సరాల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం బొంపల్లి బిజెపి కార్యకర్తల ద్వారా తెలుసుకొని, వారి ఇంటికి వెళ్లి తన ఆరోగ్యం గురించి తెలుసుకొని అతనికి ఫిజియోథెరపీ కోసం ఆర్థిక సహాయం అందించి, తన కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బిజెపి సీనియర్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొంగు మలేష్ యాదవ్,మండల ఉపాధ్యక్షులు శ్రీను, గ్రామ బిజెపి కార్యకర్తలు నరసింహ యాదవ్, మల్లేష్ యాదవ్, మహేందర్ యాదవ్, టీచర్ రాములు, టీచర్ విజయ్ వర్ధన్, డి. శ్రీనివాస్, వేణు, వెంకట్, లింగయ్య, వెంకట్రాములు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## హనుమకొండలో సైబర్ జాగరూకత దినోత్సవం

**ప్రజల్లో అవగాహన పెంపుతో విజయవంతంగా నిర్వహించిన సైబర్ క్రైమ్ పోలీసులు**




**హన్మకొండ, నవంబర్ 6 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

సైబర్ జాగరూకత దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపు కార్యక్రమాలు జరుగుతున్నాయి. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు హనుమకొండలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ గిరి కుమార్ కలకోట ఆధ్వర్యంలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఉదయం హన్మకొండలోని పలు ప్రదేశాల్లో మార్నింగ్ వాకర్స్‌తో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించగా, మధ్యాహ్నం సీకేఎమ్ కాలేజ్, ఎఫ్ఎంఎం సంస్థ, అసుంత భవన్, సుబేదారీలో విద్యార్థులు, ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించారు. సాయంత్రం సీనియర్ సిటిజెన్స్ కోసం ఏకశిలా పార్క్‌లో ప్రత్యేక చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్ కలకోట మాట్లాడుతూ ఇటీవలి కాలంలో స్టాక్స్, ట్రేడింగ్ పేరుతో పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్టులు, లోన్ యాప్స్, ఏపికే ఫైల్స్ ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అలాగే పీఎం కిసాన్ యోజన, ఎస్బిఐ యోనో, ఆర్టీఎ చలాన్ పేర్లతో నకిలీ లింకులు పంపి డబ్బులు దోచుకుంటున్న ఘటనలు పెరుగుతున్నాయి అని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా ప్రకటనలు, మార్ఫింగ్ ఫోటోలు, కొరియర్ సంస్థల పేర్లతో వచ్చే కాల్స్ వంటి వాటి ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. సైబర్ నేరం బారిన పడ్డ వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 1930 లేదా www.cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల్లో సైబర్ అవగాహన పెంచి, నేరాలను నివారించేందుకు ఈ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించామని అధికారులు తెలిపారు.

## మళ్లీ తుపాకీ పట్టిన సీపీ సజ్జనార్

**థ్రిల్లింగ్ అనుభూతి అంటూ ట్వీట్**

**హైద్రాబాద్, 6నవంబర్ (జై భీమ్ న్యూస్)**

ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా పేరొందిన సీనియర్ ఐపీఎస్ అధికారి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ మళ్లీ తుపాకీ పట్టారు. గురువారం ఉదయం హైదరాబాద్ శివార్లలోని తెలంగాణ పోలీస్ అకాడమీలో షూటింగ్ ప్రాక్టీస్ చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ బృందంతో కలిసి పిస్టల్‌తో లక్ష్య సాధన చేసిన సజ్జనార్, లక్ష్యం గురి తప్పకుండా కొట్టడం ఎప్పుడూ గొప్ప అనుభూతిని ఇస్తుంది. బుల్స్ ఐని తాకడం థ్రిల్లింగ్‌గా ఉంటుంది" అని తన సోషల్ మీడియా వేదికలో పేర్కొన్నారు. ఆ ప్రాక్టీస్ సమయంలో తీసిన ఫొటోలను కూడా ఆయన స్వయంగా పంచుకున్నారు. ఈ పోస్ట్‌తో సోషల్ మీడియాలో సజ్జనార్‌పై అభిమానులు, నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## కామారెడ్డి కలెక్టరేట్‌లో నకిలీ ఐఏఎస్ హల్చల్

**ఇంచార్జి కలెక్టర్‌నంటూ నకిలీ ఉత్తర్వులతో మహిళ హంగామా : పోలీసులు అదుపులోకి**

**కామారెడ్డి, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)**

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నకిలీ ఐఏఎస్ హల్చల్ చోటుచేసుకుంది. "నేనే ఇంచార్జి కలెక్టర్" అని చెప్పుతూ నకిలీ ఉత్తర్వులతో వచ్చిన ఓ మహిళ కలెక్టరేట్‌లో హంగామా సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నవంబర్ 2వ తేదీ నుండి సెలవులో ఉన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఇంచార్జి కలెక్టర్‌గా నిజామాబాద్ కలెక్టర్‌కు బాధ్యతలు అప్పగించింది. అయితే ఈ నెల 4వ తేదీ ఉదయం హైదరాబాదు జీడిమెట్లకు చెందిన ఇస్రత్ జహాన్ అనే మహిళ కారు లోగా వచ్చి, కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ వైపు వెళ్లి, తాను ఇంచార్జి కలెక్టర్‌గా నియమించబడినట్టు నకిలీ ఉత్తర్వులు చూపించి సిబ్బందిని ఆశ్చర్యపరిచింది. ఆమె చూపిన ఉత్తర్వులు ప్రభుత్వానికి పంపించామని, పైనుండి ధృవీకరణ వచ్చిన తర్వాత నిర్ణయం చెబుతామని అదనపు కలెక్టర్ తెలిపినప్పటికీ, మహిళ కొద్దిసేపు ఛాంబర్‌లో కూర్చొని తర్వాత వెళ్లిపోయింది. ఆమె ప్రవర్తనపై అనుమానం వచ్చిన సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీసీ కెమెరా ఫుటేజ్‌ల ఆధారంగా తూప్రాన్ వద్ద పోలీసులు ఆ మహిళను అదుపులోకి తీసుకుని విచారించగా, 2020 నుండి గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతూ, కుటుంబ సభ్యులకు తాను ఉద్యోగం పొందినట్టు చూపించేందుకు ఈ నాటకం ఆడిందని వెల్లడైంది. ఈ ఘటనపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## విద్యాసంస్థల సమాఖ్యకు ఎదురుదెబ్బ

**8న సభ నిర్వణకు పోలీసులు అనుమతి నిరాకరణ**

**హైదరాబాద్,నవంబర్6(జై భీమ్ న్యూస్):**

ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 8న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన స్వాంతన మహాసభకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. సరూర్‌నగర్, ఉప్పల్, పరేడ్‌గ్రౌండ్ మైదానాల్లోనూ సభలకు అనుమతి నిరాకరించగా.. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి సభలను అనుమతించడం లేదని.. ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించినట్లు తెలిపింది. దీనిపై సమాఖ్య ఈసీ మెంబర్స్ ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఉదయం హైకోర్టు ఈ అంశంపై అత్యవసర విచారణ జరుపనున్నది. ఎల్‌బీ స్టేడియంలో కాకపోతే సికింద్రాబాద్, ఉప్పల్, సరూర్‌నగర్ స్టేడియాల్లో సభను నిర్వహించుకునేందుకు అవకాశం ఇవ్వాలని పోలీసులను కోరగా.. అనుమతి నిరాకరించారు. 8వ తేదీన అధ్యాపకుల స్వాంతన సభను బండ్లగూడలోని అరోరా ఇంజినీరింగ్ క్యాంపస్‌కి మార్చాలని నిర్ణయించారు. శుక్రవారం హైకోర్టు ఇచ్చే తీర్పును బట్టి మహాసభను ఎక్కడ నిర్వహించాలనేది ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య నిర్ణయించనున్నది. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ నెల 11న తలపెట్టిన విద్యార్థుల మహార్యాలీని 15వ తేదీకి వాయిదా వేసినట్లు ఈసీ కోర్ కమిటీ సభ్యులు వెల్లడించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## అత్యవసర శస్త్రచికిత్సతో 16 ఏళ్ల బాలుడి ప్రాణాలను కాపాడిన మెడికేర్ వైద్యులు



**జై భీమ్ న్యూస్ బెంగళూరు :**

మహాదేవపుర నియోజకవర్గంలోకి వైట్‌ఫీల్డ్ లో కడుపు నొప్పి మరియు వాంతులు చేసిన 16 ఏళ్ల బాలుడిని మెడికేర్ ఆసుపత్రిలో చేర్చారు. అతని ఉదరం వాపు కారణంగా అత్యవసరంగా సిటీ స్కాన్ చేయించారు, ఇది అరుదైన పరిస్థితిని వెల్లడించింది. సాధారణంగా, గర్భధారణ సమయంలో శిశువు యొక్క ప్రేగులు సరైన దశలో వక్రీకరిస్తాయి. కానీ ఈ బాలుడు తల్లి గర్భంలో ఉన్నప్పుడు అతని ప్రేగులు తప్పు రేటుతో ఉన్నాయి, దీనివల్ల అతను అసాధారణంగా అభివృద్ధి చెందుతాడు. ఇటువంటి కేసులు సాధారణంగా చిన్న పిల్లలలో మాత్రమే కనిపిస్తాయి. కానీ 14 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ఎవరైనా దీనిని అనుభవించడం చాలా అరుదు. మెడికేర్ హాస్పిటల్ వైట్‌ఫీల్డ్‌లోని జనరల్ సర్జన్ డాక్టర్ వంశీ కృష్ణ, పేగు ప్రదేశంలో అసాధారణ భ్రమణాన్ని సరిచేయడానికి వెంటనే ల్యాండ్స్ ప్రక్రియతో అన్వేషణాత్మక లాపరోటమీని నిర్వహించారు. "ఈ కేసు చాలా అరుదు. మిడ్‌గట్ మాల్‌రొటేషన్ సాధారణంగా శిశువులలో కనిపిస్తుంది. ఈ సందర్భంలో, ఇది 16 సంవత్సరాల వయస్సులో కనిపించింది. సకాలంలో చికిత్స చేయకపోతే, అంతరాలు గ్యాంగ్రీనస్‌గా మారేవి మరియు ప్రాణాంతకం అయ్యేవి. తక్షణ రోగ నిర్ధారణ మరియు శస్త్రచికిత్స రోగి ప్రాణాలను కాపాడాయి," అని డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

**చిన్న ఏమరుపాటు కూడా పనికి రాదు**
**ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి**
**ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి**
**బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి**
**మంత్రులు, పార్టీ నేతలకు సిఎం దిశానిర్దేశం**

**హైదరాబాద్,నవంబర్6(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది. ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో 45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం. దీంతో పాటు బస్తీల వారీగా పరిస్థితిని కూడా సీఎం సమీక్షించినట్టు తెలుస్తోంది.

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

**సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు**
**డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు**
**డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి**
**శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి**
**డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష**



**అమరావతి,నవంబర్ 6(జై భీమ్ న్యూస్):**

సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. ఏఐని వాడితో జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు, ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పికాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్‌ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు.

దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్ధంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బ్జడెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్ధంగా జరగాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఇ్గ÷ల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేక పోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమిక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ యాదికి వచ్చాడా

**రేవంత్ ఎన్టీఆర్ విగ్రహ ప్రకటనపై మండిపడ్డ బిఆర్ఎస్**
**గోపీనాథ్ అసలుసిసలు ఎన్టీఆర్ అభిమాని అన్న పువ్వాడ, నామా**

**హైదరాబాద్,నవంబర్6(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రావడంతోనే ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ రెడ్డి హడావుడి చేస్తున్నాడని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావుతో కలిసి పువ్వాడ అజయ్ మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ పట్ల మాగంటి గోపినాథ్ ఎంత విశ్వాసంగా ఉన్నారో.. కేసీఆర్ పట్ల అంత కంటే ఎక్కువగా ఉన్నారు. తనను పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారని అయినా చివరివరకు కేసీఆర్‌తోనే ఉంటానని వారికి చెప్పానని గోపినాథ్ అన్నారు. గోపినాథ్ చనిపోయినపుడు కేసీఆర్ తన సొంత కుటుంబ సభ్యుడు కోల్పోతే ఎంత భాధపడుతారో అంత భాధ పడ్డారు. మాగంటి సునీత కన్నీళ్లను కూడా మంత్రులు వెటకారం చేసేలా మాట్లాడడాన్ని ప్రపంచం అంతా చూసింది. ఒక ఆడబిడ్డపై అంత నీచంగా మాట్లాడడం తగదు అని పువ్వాడ అజయ్ పేర్కొన్నారు. అన్ని వర్గాలకు గుర్తింపు ఇచ్చినట్లే కమ్మ సామాజికవర్గానికి కూడా కేసీఆర్ మంచి గుర్తింపు ఇచ్చారు. రాజకీయంగా, అన్ని రంగాల్లోనూ అవకాశాలు చాలా ఇచ్చి ప్రోత్సహించారు. సినీ నటుడు కృష్ణ చనిపోతే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేయాలని చెప్పిన మహనీయుడు కేసీఆర్. ఇవాళ ఎన్నిక వచ్చిందని ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ హడావుడి చేస్తున్నారు అని మాజీ మంత్రి పువ్వాడ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ విగ్రహం పెడతామని ఎన్టీఆర్ పేరు రేవంత్ రెడ్డి వాడుకుంటున్నాడు. తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు, ఎందుకు ఎన్టీఆర్ విగ్రహం గుర్తుకురాలేదని నిలదీశారు. ఎన్టీఆర్ అభిమాని మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో వచ్చిన ఎన్నికలో సునీతకు కేసీఆర్ అవకాశం ఇచ్చారు. మూడుసార్లు గోపీని ఆదరించినట్లే సునీతను ఆదరించాలి. 1983 నుంచి చివరి వరకు ఎన్టీఆర్ వెంట ఉన్న నేత మాగంటి గోపీనాథ్. పదేళ్లలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో, హైదారాబాద్‌లో కనీవిని ఎరగని అభివృద్ధి జరిగింది. హైదరాబాద్ అభివృద్ధి చూసే మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించారు అని నామా నాగేశ్వర్ రావు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా? ఖమ్మంలో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని మేము పెట్టాం, ఎన్టీఆర్ చరిత్రను గ్రానైట్‌పై రాశాం. ఎన్టీఆర్ చరిత్ర ఉన్న గ్రానైట్ రాళ్లను తొలగించారు. ఇవాళ ఉప ఎన్నిక కోసం ఎన్టీఆర్ విగ్రహం అని మాట్లాడుతున్నారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశాం. రాజకీయ అవకాశాల కోసం అన్ని పార్టీలు తిరిగిన వారు రేపు ఏ పార్టీలో ఉంటారో తెలియదు. సామాజిక వర్గం మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదు అని మాజీ ఎంపీ నామా పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని చూసి ప్రజలు తీర్పు ఇవ్వాలి. రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఎలా సాగుతుందో అందరమూ చూస్తున్నాం. మాగంటి సునీతను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని నామా నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఇక్కడ స్థిరపడ్డ పక్క రాష్ట్రాల వారిని అక్కున చేర్చుకున్నాడు. రామోజీ రావును పక్కా రాష్ట్రం పోలీసులు అరెస్టు చేసేందుకు వస్తే, నా రాష్ట్రం నుండి ఎవరిని అరెస్టు చేయడానికి వీలు లేదని, రామోజీ రావు మీద చెయ్యి కూడా పడకుండా కేసీఆర్ అడ్డుకున్నాడు అని నామా నాగేశ్వర్ రావు తెలిపారు.

# ప్రధాని మోడీతో సరదాగా సాగిన క్రికెటర్ల సంభాషణ

**చదువుకున్న స్కూళ్లకు వెళ్లి స్ఫూర్తి నింపాలని మోడీ సూచన**
**నూనె వాడకాలు తగ్గించేలా, ఒబిసిటీపైనా ప్రచారకర్తలుగా నిలవాని హితవు**

**న్యూఢిల్లీ,నవంబర్6(జై భీమ్ న్యూస్):**

ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్-2025 లో విజేతగా నిలిచిన భారత జట్టు బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ వారితో సరదాగా ముచ్చటించారు. అలాగే వారికి పలు సూచనలు చేశారు. గెలుపు అనే ఉత్సాహంలో ఉండడంతో పాటు, ప్రజల్లో క్రేజీ ఏర్పడినందున దానిని పాజిటివ్‌గా ఉపయోగించాలన్నారు. ఎవరికి వారు తాము చదువుకున్న స్కూళ్లకు వెళ్లి అక్కడి విద్యార్థులతో ముచ్చటించాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపిన వారు అవుతారని ప్రధాని అన్నారు. అలాగే వారు కూడా మిమ్ములను చూసి స్ఫూర్తి పొందుతారని అన్నారు. వారినుంచి కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఆ తరవాత ఏవైనా మూడు స్కూళ్లను ఎంచుకుని సందర్శించాలన్నారు. అంతేగాకుండా నూనె ఉపయోగాలను తగ్గించడం, ఒబిసిటీ మీద ప్రచారం చేయడం వంటివి చేయాలని మహిళా క్రికెటర్లకు సూచించారు. ఈ క్రమంలో పలువురు తమ అభిప్రాయాలను మోదీతో పంచుకున్నారు. మోడీ పట్ల భారత స్టార్ క్రికెటర్ దీప్తి శర్మ అభిమానం చాటుకుంది. ఆయనను నేరుగా కలవాలని ఎన్నాళ్ల నుంచో ఎదురు చూస్తున్నానని.. ఇప్పటికి తన కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేసింది. ప్రధాని మోదీతో దీప్తి మాట్లాడుతూ.. 'మిమ్మల్ని కలవాలని ఎన్నాళ్లుగానో వేచి చూస్తున్నా. ఈరోజు నేను సంతోషంగా ఉన్నాను. 2017లో మీరు మాతో ఓ మాట చెప్పారు. అవరోధాలను అధిగమించి సవాళ్లను సమర్థవంతంగా పూర్తి చేసినవాళ్లే అసలైన ఆటగాళ్లు అని మీరన్నారు. కఠినంగా శ్రమిస్తే తప్పక ఫలితం వస్తుందని చెప్పారు. మీ మాటలు, సలహాలు మాలో స్ఫూర్తిని నింపాయి' అని దీప్తి శర్మ ప్రధాని మోదీతో పేర్కొంది. ఈ క్రమంలో మోదీ లార్డ్ హనుమాన్ టాటూ మీకెలా ఉపయోగపడుతుంది? అని దీప్తిని అడిగారు. ఆమె సమాధానం ఇస్తూ.. 'నా కంటే నేను హనుమాన్‌నే ఎక్కువగా నమ్ముతాను. నా ఆట మెరుగుపడటానికి ఆయన మీదున్న నా నమ్మకం, సానుకూల దృక్పథమే కారణం' అని దీప్తి బదులిచ్చింది. కాగా మహిళల వరల్డ్‌కప్-2025లో భాగంగా సౌతాఫ్రికాతో్ ÷నైల్లో దీప్తి శర్మ 58 పరుగులు చేయడంతో పాటు.. ఐదు వికెట్లు తీసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. టోర్నీ ఆసాంతం మంచి ప్రదర్శన కనబరిచి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా దీప్తి శర్మ నిలిచింది. మహిళల వన్డే వరల్డ్‌కప్ గెలిచిన హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత బృందం బుధవారం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమ్మాయిలతో ప్రధాని మోదీ సరదాగా ముచ్చటించారు. ప్రతి ప్లేయర్‌తో సంభాషించి వారి వద్ద నుంచి అనేక విషయాలను రాబట్టారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీకి ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ప్రధానితో సంభాషణ సందర్భంగా టాపార్డర్ బ్యాటర్ హర్లీన్ డియోల్ ఓ ఆసక్తికర ప్రశ్న అడిగింది. 'మీ స్కిన్ ఎప్పుడూ చాలా గ్లోగా కనిపిస్తుంది. మీ స్కిన్ టోన్ రహస్యం ఏంటి సర్..?' అని ప్రశ్నించింది. ఈ ప్రశ్నతో అక్కడ నవ్వులు విరబూశాయి. ఇక ఊహించని ఈ ప్రశ్నకు ప్రధాని తొలుత ఆశ్చర్యపోయారు. 'నేను వాటి గురించి అంతగా ఆలోచించను' అంటూ సమాధానమిచ్చారు.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది





**గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు**
**గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం**
**ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు**

**హైదరాబాద్,నవంబర్6(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్లో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు.



# ఓట్చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

**సేకరించిన సంతకాల దస్త్రాలను ఢిల్లీకి రవాణా**
**జెండా ఊపి ప్రారంభించిన పిసిసి చీఫ్ షర్మిల**

**విజయవాడ,నవంబర్6(జై భీమ్ న్యూస్):**



బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కులో ఢిల్లీకి పంపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ బుధవారం హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు. అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధి బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడటానికి పోరాటం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబితా డిజిటర్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు.

# ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఎపి

**దాడులతో మారుతున్న పరిస్థితులు**
**డ్రగ్స్, గంజాయిలకు వ్యతిరేకంగా ప్రచారం**
**పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్ జగన్ అనుచరుడు**
**వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత**

**అమరావతి,నవంబర్6(జై భీమ్ న్యూస్):**



ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా? మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు అని అనిత తెలిపారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి.. ఇటీవల డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కొండారెడ్డి కలిసి ఉన్న ఫోటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలపై హోంమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి ఏపీలో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో అని కూటమి ప్రభుత్వం అంటుంటే... వైసీపీ నేతలు డ్రగ్స్ కావాలి బ్రో అంటున్నారంటూ కామెంట్స్ చేశారు.ఈగల్ వ్యవస్థను ప్రారంభించాక యువత డ్రగ్స్ వాడకం తగ్గించిందన్నారు. విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు దొరికిపోయారని తెలిపారు. కొండారెడ్డి యువతకు డ్రగ్స్ ఇచ్చి పాడు చేస్తుంటే జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొండారెడ్డిని పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. డ్రగ్స్ వాడే వాళ్లకి పార్టీలతో సంబంధం లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కొండారెడ్డి డ్రగ్స్ ఇస్తున్నాడని తెలిపారు. తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# బండి బోరబండ ప్రచారానికి అనుమతి నిరాకరణ

**పోలీసుల తీరుపై మండిపడ్డ బిజెపి శ్రేణులు**

**హైదరాబాద్,నవంబర్6(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా చేయనున్న ప్రచారంలో భాగంగా బోరబండలో బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ మీటింగ్‌కు పోలీసులు అనుమతి రద్దు చేశారు. షెడ్యూల్ ప్రకారం బండి సంజయ్ మీటింగ్ గురువారం సాయంత్రం కొనసాగాల్సి ఉంది. తాజాగా ఆయన మీటింగ్ కు పర్మిషన్ ఇవ్వకపోవంతో పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణుల మండిపడుతున్నాయి. కాంగ్రెస్ తమపై కుట్రలు చేస్తోందని, కనీసం ప్రచారం చేసుకోనివ్వకుండా ఇలా పర్మిషన్ కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే తమ సభకు అనుమతి ఇచ్చి రద్దు చేయడమేంటని బీజేపీ ఎన్నికల ఇంఛార్జ్ ధర్మారావు ప్రశ్నించారు. కచ్చితంగా సాయంత్రం బోరబండలోనే మీటింగ్ జరిపి తీరుతామని స్పష్టం చేశారు. బీజేపీ శ్రేణులంతా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వెల్లడించారు.

# చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య

**సంగారెడ్డి,నవంబర్6(జై భీమ్ న్యూస్):**

అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపోతుంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కానీ ఇందుకు భిన్నంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచివేస్తోంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్సియల్ సమస్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపోయినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు.సంగారెడ్డిలో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది. ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది. చీమల ఫోబియాతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శర్వా హోమ్స్ లో మనీషా ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. చీమల ఫోబియాతో తాను చనిపోతున్నానని, తన కూతురు జాగ్రత్త అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చీమల ఫోబియాతో మహిళా చనిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహిణి మరణించడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

# 8న వారణాసి పర్యటనకు ప్రధాని

**4 కొత్త వందేభారత్ లను ప్రారంభించనున్న మోడీ**

న్యూఢిల్లీ,నవంబర్6(జై భీమ్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 8న వారణాసిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా 4 కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించనున్నారు. ఈ రైళ్లు బనారస్-ఖజురహో, లఖ్‌నవూ-సహరన్‌పుర్, ఫిరోజ్‌పుర్-దిల్లీ, ఎర్నాకుళం-బెంగళూరు మార్గాల్లో నడవనున్నాయి. నవంబర్ 8న ఉదయం 8.15 గంటలకు వారణాసిలో ప్రధాని ఈ రైళ్లకు జెండా ఊపి ప్రారంభించనున్నారు. భారత రైల్వే ఆధునికీకరణలో ఇది మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవనుందని ప్రధాన మంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. బనారస్-ఖజురహో వందే భారత్ రైలు వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్ వంటి ఆధ్యాత్మిక కేంద్రాల మీదుగా ఖజురహోకు చేరుకుంటుంది. దీని ద్వారా ప్రస్తుతం ఉన్న ప్రత్యేక రైళ్లతో పోలిస్తే దాదాపు 2 గంటల 40 నిమిషాల ప్రయాణ సమయం ఆదా కానుంది. లఖ్‌నవూ-సహరన్‌పుర్ వందే భారత్ రైలు సీతాపూర్, షాజహాన్‌పూర్, బరేలీ, మొరాదాబాద్, బిజ్నోర్ మీదుగా సహారన్‌పుర్ చేరుకుంటుంది. దాదాపు 7 గంటల 45 నిమిషాల్లో ప్రయాణం పూర్తి చేస్తుంది. దీంతో దాదాపు గంటపాటు సమయం ఆదా అవుతుంది. ఫిరోజ్‌పూర్-దిల్లీ వందేభారత్ రైలు కేవలం 6 గంటల 40 నిమిషాల్లో దిల్లీ చేరుకోనుంది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్, బఠిండా, పటియాలా నగరాల మీదుగా రాజధాని చేరనుంది. ఎర్నాకుళం-బెంగళూరు వందేభారత్ రైలు 8 గంటల 40 నిమిషాల్లో ప్రయాణం పూర్తి చేస్తుంది. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య సేవలందించనుంది.

# జూబ్లీహిల్స్‌లో వేడెక్కిన ప్రచారం

**కోడికూరపై పాటపాడి ఆకట్టుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే**

హైదరాబాద్,నవంబర్6(జై భీమ్ న్యూస్): అన్ని ప్రధాన పార్టీలకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది. ఎన్నిక తేదీ దగ్గరపడుతుండటంతో హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ తరఫున వీ నవీన్ యాదవ్ ఉపఎన్నికలో పోటీ చేస్తున్నారు. జోరుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇక, నవీన్ యాదవ్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం చురుగ్గా ప్రచారంలో పాల్గొంటున్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. అశ్వారావు పేట కాంగ్రెస్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన చాలా వినూత్నంగా ప్రచారం చేశారు. ప్రచారం సందర్భంగా ఓ చికెన్ షాపులో ఆయన సందడి చేశారు. చికెన్ కొట్టడంతో పాటు చికెన్‌పై పాట పాడి అందర్నీ ఆశ్చర్యపరిచారు. 'కొయ్యక కొయ్యక నేను కోడిని కోసి వండుకుంటే..' అని పాట సాగుతుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోపై స్పందిస్తున్న నెటిజన్లు ఎమ్మెల్యే పాటపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# విషాహారంత తిని 140 గొర్రెలు మృత్యువాత

నల్లగొండ,నవంబర్6(జై భీమ్ న్యూస్): నల్లగొండ జిల్లా వేములపల్లిలో దారుణం జరిగింది. మేత మేస్తూ అకస్మాత్తుగా సుమారు 140 గొర్రెలు మృతి చెందాయి. పొలంలో గొర్రెలు ఎక్కడిక్కడ ఉన్నచోటనే మృత్యువాత పడ్డాయి. చనిపోయిన గొర్రెలు సూర్యాపేట జిల్లా పెనుపాడు మండలం అనంతారం, అన్నారం, దోసపాడు గొర్రెల కాపరులకు చెందినవి. గురువారం ఉదయం పొలంలో మేత మేస్తుండగా..గొర్రెలన్నీ ఒక్కసారిగా ఉన్నచోటనే చనిపోయాయి. ఈ ఘటనలో గొర్రెల కాపరులు ఆందోళన చెందారు..ఒక్కొక్కటిగా చూస్తుండగానే 140 గొర్రెలు చనిపోవడంతో లబోదిబోమంటున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులు మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. విష ఆహారం తినడం వల్లనే గొర్రెలు మరణించినట్లు భావిస్తున్నారు అధికారులు. మరణించిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించనున్నారు అధికారులు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అఖండ-2పై ఆసక్తికర పోస్ట్




### మూవీలో శంకర్ మహదేవ్, కైలాశ్ ఖేర్ పాటలు

తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి అఖండ 2. బాలకృష్ణ , బోయపాటి శీను కాంబోలో వస్తోన్న ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. అఖండ ఫస్ట్ పార్ట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బీజీఎం ఏ రేంజ్‌లో సినిమాకు హైలెట్‌గా నిలిచిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక సీక్వెల్ ప్రాజెక్ట్‌లో అంతకుమించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. కాగా మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్‌కు థ్రిల్ అందించే అదిరిపోయే వార్త ఒకటి ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లెజెండరీ సింగర్స్‌లో టాప్‌లో ఉంటారు శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్. ఈ ఇద్దరు సింగర్స్ పాటలు దేశమంతా ఎక్కడో ఒకచోట మార్మోగుతుంటాయని తెలిసిందే. అఖండ 2 కోసం ఈ ఇద్దరు కలిసి పనిచేయబోతున్నారన్న వార్త హైప్ పెంచేస్తుంది. నవంబర్ 7న అఖండ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమోను ప్రకటించనున్నారని తెలిసిందే. నవంబర్ 9న ఫుల్ ట్రాక్‌ను లాంచ్ చేయనున్నారు. ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ పాడినట్టు థమన్ ప్రకటించడంతో ఓ వైపు పాటతోపాటు మరో సినిమాపై కూడా అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇక ఈ ఇద్దరి వాయిస్‌తో థియేటర్లలో స్పీకర్లు బద్దలు ఖాయమైపోయినట్టేనని అంటున్నారు సినీ జనాలు.



# ముదిరిన మంగళసూత్రం వివాదం

### గాయని చిన్మయిపై అసభ్య ట్రోల్స్
### గనర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు ఫిర్యాదు

ప్రముఖ సినీ గాయని చిన్మయి శ్రీపాద మరోసారి సోషల్ మీడియాలో ట్రోలింగ్ బారిన పడింది. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆమె హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లింది. చిన్మయి చేసిన ఫిర్యాదు ప్రకారం సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు చాటింగ్ ద్వారా తనను ఉద్దేశిస్తూ రాయడానికి వీలు లేని అసభ్య పదాలతో వేధిస్తున్నారు. తాను సాధారణంగా ట్రోలింగ్‌ను పట్టించుకోనప్పటికీ, ఈసారి ట్రోలర్స్ తన పిల్లలను కూడా ట్రోలింగ్‌లోకి లాగి, వారు చనిపోవాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ముఖ్యంగా, 'మంగళసూత్రం' ధరించడం గురించి తన భర్త, నటుడు రాహుల్ రవీంద్రన్ ఇటీవల చేసిన కామెంట్స్‌పై ఒక యువకుడు అసభ్యంగా ట్రోల్ చేయడాన్ని చిన్మయి పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే చిన్మయి ఫిర్యాదుపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తక్షణమే స్పందించారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు హైదారాబాద్ పోలీసులను ఆదేశించాడు. సింగర్ చిన్మయి భర్త, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఒక మీడియా ఇంటర్వ్యూలో 'మంగళసూత్రం' గురించి మాట్లాడుతూ, 'మంగళసూత్రం ధరించాలా? వద్దా? అనేది పూర్తిగా తన భార్య చిన్మయి నిర్ణయం అని. ఆ విషయంలో ఆమెను తాను బలవంతం చేయను అని వ్యాఖ్యానించారు. అయితే రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. కొందరూ వ్యాఖ్యలపై రాహుల్‌కి మద్దతునిస్తుండగా.. మరికొందరూ.. హిందు ధర్మాన్ని కించపరుస్తున్నారంటూ చిన్మయి-రాహుల్ దంపతులను టా÷-గ్గ÷ట్ చేసి విమర్శించడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంలో చివరకు పిల్లల వరకు వెళ్లి ట్రోల్ చేయడంతో చిన్మయి పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చింది.


# బాక్సాఫీస్ వార్ అన్నది మీడియా సృష్టి

### ఏ సినిమాకు ఏదీ పోటీ కాదన్న అడవి శేష్

బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదం అని నటుడు అడివి శేష్ తన అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'డెకాయిట్' మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' కూడా విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. టాక్సిక్' సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించని చోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్‌లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన 'కేజీఎఫ్' షారుక్ 'జీరో' ఒకేసారి విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉందన్నారు. రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకు వస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుందనేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. 'లగాన్', 'గదర్: ఏక్ ప్రేమ్ కథ' ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుందని అడివి శేష్ చెప్పారు.



# తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన కుంభమేళా మోనాలిసా



సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు. . మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్ గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్ గా కూడా ఛాన్స్ దక్కించుకుంది. ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్ గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పుడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది. ఇట్స్ ఓకే గురు, క్రష్ లాంటి సినిమాలతో తెలుగుతెరకు పరిచయమైన హీరో సాయి చరణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం లైఫ్. శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్ పై అంజయ్య విరిగినేని, ఉష విరిగినేనిలు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో సాయి చరణ్ సరసన మోనాలిసా హీరోయిన్ గా నటిస్తోంది. మంచి కథతో తెరకెక్కుతున్న చిత్రమని, పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కు సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కొద్దిగా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా మోనాలిసాను తెలుగులో ఆపడం ఎవరితరం కాదు. మరి ఈ పూసలు అమ్ముకొనే పిల్ల తెలుగు హీరోయిన్ గా సెట్ అవుతుందా లేదా అనేది చూడాలి.